PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 25-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :50 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## మా జోలికొస్తే ఊరుకోం: అమెరికాకు పుతిన్ తీవ్ర హెచ్చరిక

రష్యా ఆయిల్ కంపెనీలపై
అమెరికా కొత్త ఆంక్షలు

ఆర్థికంగా పెద్ద ప్రభావం
ఉండదన్న పుతిన్

ఇది స్నేహపూర్వక చర్య కాదంటూ వ్యాఖ్య




## ఇజ్రాయెల్‌ను మేమే రక్షించుకుంటాం.. అమెరికాపై ఆధారపడం

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు
సంచలన వ్యాఖ్యలు చేశారు.

తమ దేశం(ఇజ్రాయెల్) అమెరికా రక్షిత ప్రాంతం
కాదని, ఎలాంటి ముప్పు ఎదురైనా ఇజ్రాయెల్
స్వయంగా ఎదుర్కొంటుందని
ఆయన స్పష్టంగా తెలిపారు.



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ దేశం(ఇజ్రాయెల్) అమెరికా రక్షిత ప్రాంతం కాదని, మిగతా 2లో

## ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి



- కర్నూలు ప్రమాదం... ట్రావెల్స్ సంస్థలపై రామచందర్ రావు సీరియస్
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని రామచందర్ రావు కోరారు.
- కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు స్పందించారు.
- హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని మిగతా 2లో

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమురి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా.. గాయపడిన క్షతగాత్రులకు రెండు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇక. కర్నూలు ప్రమాదంలో బైకర్ సహా 20 మంది ప్రయాణీకులు మృతి చెందిన విషయం తెలిసిందే.

వీరితో తెలంగాణకు సంబంధించిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నుంచి పలువురు ప్రయాణికులు బెంగళూరుకు వెళ్లారు.

సూరారంలో ఇద్దరు, జేఎన్‌టీయూ వద్ద ముగ్గురు ప్రయాణీకులు బస్సు ఎక్కారు.

సూరారం వద్ద ఎక్కిన గుణసాయి కిటికీలోంచి దూకి సురక్షితంగా బయటపడగా.. మరో వ్యక్తి ప్రశాంత్ ఫోన్ సిచ్చాఫ్ వస్తోంది.

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలతో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

తక్షణమే ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై

# తెలంగాణ సీఎం ఆరా

**బస్సు ప్రమాదం.. తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**రోడ్డు ప్రమాదంలో దగ్ధమైన బస్సులో 19 మృతదేహాలను వెలికితీశారు.**

**ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి.**

**ఈ ఘటన నుంచి 21 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు.**

**కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిలతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు.**



హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమురి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా.. గాయపడిన క్షతగాత్రులకు రెండు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక, కర్నూలు ప్రమాదంలో బైకర్ సహా 20 మంది ప్రయాణీకులు మృతి చెందిన విషయం తెలిసిందే. రోడ్డు ప్రమాదంలో దగ్ధమైన బస్సులో 19 మృతదేహాలను వెలికితీశారు. మిగతా 2లో

### ప్రజలు కోరుకుంటేే

# కొత్త పార్టీ పెడతా

**25 నుంచి 'జాగృతి జనం బాట' యాత్రకు శ్రీకారం**
**కర్నూల్ బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది**
**నాలుగు నెలల పాటు 33 జిల్లాల్లో పర్యటించనున్నట్లు వెల్లడి**
**గ్రూప్-1 నియామకాలపై సుప్రీంకోర్టుకు లేఖ**
**వీవోఏల వేతనాలు రూ.26 వేలకు పెంచాలని డిమాండ్**
**వారి కోసం లాఠీ దెబ్బలు తినడానికైనా సిద్ధమన్న కవిత**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఆకాంక్షిస్తే, వారి కోరిక మేరకు తాను తప్పకుండా రాజకీయ పార్టీని స్థాపిస్తానని స్పష్టం చేశారు. మిగతా 2లో

## రూ.79,000 కోట్ల ఆయుధాల సేకరణకు కేంద్రం ఓకే



- అత్యాధునిక ఆయుధాలు, సైనిక ఉపకరణాలతో త్రివిధ దళాలను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా రక్షణ శాఖ మరో భారీ ప్రతిపాదనకు పచ్చజెండా ఊపింది.
- మొత్తంగా రూ.79,000 కోట్ల విలువైన ఆయుధాలు, మిలటరీ హార్డ్‌వేర్ కొనుగోలుకు సంబంధించిన సమీకరణ ప్రతిపాదనకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలోని రక్షణ కొనుగోళ్ల మండలి తమ సమావేశంలో ఆమోదముద్ర వేసింది మిగతా 2లో

## విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి

**బస్సు ప్రమాద ఘటన మనసును కలచివేసింది**

ఏపీలోని కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని చిన్న టేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై బిఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు స్పందించారు.

బస్సు ప్రమాద ఘటనలో పలువురు ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోవడం మనసును కలచివేసిందన్నారు.



ఏపీలోని కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని చిన్న టేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై బిఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు స్పందించారు.బస్సు ప్రమాద ఘటనలో పలువురు ప్రయాణీకులు ప్రాణాలు మిగతా 2లో

### రాష్ట్రంలో మజ్లిస్ పార్టీ

# దౌర్జన్యాలు పెరిగిపోయాయి

**బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్**

రాష్ట్రంలో మజ్లిస్ పార్టీ దౌర్జన్యాలు, రౌడీయిజం, గూండాయిజం పెరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మజ్లిస్ పార్టీని బీఆర్ఎస్ బాటలోనే పెంచి పోషిస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాత్రి వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్, వెంగళరావునగర్ కాలనీలలో పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మిగతా 2లో



## ట్రావెల్స్ ఓనర్లూ.. ఇకపై హత్య కేసులు పెడతాం



- కర్నూలు బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్పందన
- నిర్లక్ష్యంగా ఉంటే ట్రావెల్స్ యజమానులపై హత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక
- ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్ లేని బస్సులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ మిగతా 2లో

కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీ షీటర్ కు టికెట్ ఇచ్చింది.. చిత్తుగా ఓడించండి: కేసీఆర్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

ఉప ఎన్నికపై సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

ఈ ఎన్నికలో రౌడీషీటర్ గెలిస్తే శాంతిభద్రతల పరిస్థితి ఏంటి?

ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి అడగండి

రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది

బీజేపీ గురించి జూబ్లీహిల్స్ ఓటర్లు ఆలోచించడం లేదు

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమైంది..

భారీ మెజారిటీయే మన లక్ష్యం

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌లో పార్టీ కీలక నేతలతో సమావేశమయ్యారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై కేసీఆర్ వారితో చర్చించారు.

ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలపై చర్చించారు.

మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజల వద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలతో కేసీఆర్ పునరుద్ఘాటించారు.

### 'ప్రజల వద్దకు వెళ్లి ఆ విషయం

# చెప్పండి చాలు'

**ఈ ఫలితం జీహెచ్ఎంసీ ఎన్నికలపై ప్రభావం చూపుతుంది**

**జూబ్లీహిల్స్ ప్రచారంలో రౌడీషీటర్లు వీరంగం వేస్తున్నారు**

**హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు ఈ ఎన్నిక ఒక పరీక్ష**




**"కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం గుల్లగా మారింది. శాంతిభద్రతలకు మారుపేరైన హైదరాబాద్‌లో ప్రశాంత వాతావరణం కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. మా పదేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ కాంగ్రెస్ వచ్చాక కనుమరుగయ్యాయి" అని ఆయన విమర్శించారు.**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌లో పార్టీ కీలక నేతలతో సమావేశమయ్యారు.

## కాంగ్రెస్ మాఫియా రాజ్యం..



- సెటిల్మెంట్లకు కేంద్రంగా రేవంత్‌రెడ్డి ఇల్లు.. తుపాకీ సంస్కృతి ఆరోపణలపై సీఎం స్పందించాలి
- మంత్రి వేధింపులు భరించలేకనే రిజ్వీ వీఆర్ఎస్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసం అవినీతి, భూఆక్రమణలు, సెటిల్మెంట్లకు కేంద్రంగా మారిపోయిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మాఫియా రాజ్యంగా మిగతా 2లో

## మా జోలికొస్తే ఊరుకోం: అమెరికాకు పుతిన్ తీవ్ర హెచ్చరిక

తమపై అమెరికా విధించిన కొత్త ఆంక్షలను ఒకవైపు తేలిగ్గా తీసుకుంటూనే, మరోవైపు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. ఆంక్షల వల్ల తమ ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం ఉండదని స్పష్టం చేసిన ఆయన, ఒకవేళ తమపై క్షిపణులతో దాడి చేసే సాహసం చేస్తే మాత్రం ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని అమెరికాను హెచ్చరించారు.రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలు- రోస్‌నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా బుధవారం ఆంక్షలు విధించింది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత రష్యాపై ఆంక్షలు విధించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో గురువారం పుతిన్ మీడియాతో మాట్లాడారు. "ఈ ఆంక్షలు కచ్చితంగా తీవ్రమైనవే. వాటి వల్ల కొన్ని పరిణామాలు ఉంటాయి. కానీ, మా ఆర్థిక వ్యవస్థను గణనీయంగా ప్రభావితం చేయలేవు" అని ఆయన అన్నారు. ఇది ఒక స్నేహపూర్వక చర్య కాదని, ఇప్పుడిప్పుడే మెరుగుపడుతున్న రష్యా-అమెరికా సంబంధాలను ఇది దెబ్బతీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.తన పదవీకాలం ప్రారంభంలో రష్యాతో సత్సంబంధాలు నెరపాలని ట్రంప్ ప్రయత్నించారు.

### ఇజ్రాయెల్‌ను మేమే రక్షించుకుంటాం..

### అమెరికాపై ఆధారపడం

ఎలాంటి ముప్పు ఎదురైనా ఇజ్రాయెల్ స్వయంగా ఎదుర్కొంటుందని ఆయన స్పష్టంగా తెలిపారు. ఇజ్రాయెల్ భద్రతను కాపాడేది ఇజ్రాయెల్ మాత్రమే. మేము ఇతర దేశాలపై ఆధారపడలేం అంటూ వ్యాఖ్యలు చేశారు.గాజా కాల్పుల విరమణ ఒప్పందం పురోగతిపై చర్చించేందుకు బుధవారం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో నెతన్యాహు సమావేశమయ్యారు. వాన్స్-నెతన్యాహు సమావేశంలో గాజా పరిస్థితి, హమాస్ కార్యకలాపాలు, యుద్ధానంతర పునరావాసం, అంతర్జాతీయ సాయంపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ క్రమంలో నెతన్యాహు మాట్లాడారు. గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరిస్తే భవిష్యత్తులో ఆ ప్రాంతం నుంచి ఉద్భవించే భద్రతా ముప్పులకు ఇజ్రాయెల్ సమాధానం చెప్పే అవకాశాలు తగ్గిపోతాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ భద్రతను కాపాడేది ఇజ్రాయెల్ మాత్రమే. మేము ఇతర దేశాలపై ఆధారపడలేం అని స్పష్టం చేశారు. గాజా యుద్ధం తరువాత భవిష్యత్తు పరిపాలనపై అంతర్జాతీయ వర్గాలు వివిధ ప్రతిపాదనలు చేస్తుండగా నెతన్యాహు వ్యాఖ్యలు కీలకంగా మారాయి.అంతకుముందు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, నెతన్యాహు కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ వాన్స్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్, అమెరికా ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. హమాస్‌ను నిరాయుధీకరణ చేయడం, ఆ సంస్థ ఇకపై ఇజ్రాయెల్‌కు ముప్పుగా మారకుండా చూసుకోవడం, గాజాను పునర్నిర్మించడం వంటి అంశాలు సులభం కావు. కానీ మేము ఆశావహ దృక్పథంతో ముందుకు వెళ్తున్నాం' అని చెప్పుకొచ్చారు.గాజా సంక్షోభం తగ్గించాలంటే రాజకీయ స్థాయిలో సమగ్ర పరిష్కారం అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు. హమాస్ నిరాయుధీకరణతో పాటు పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోతే మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. నెతన్యాహు, వాన్స్ సమావేశం అనంతరం ఇరుదేశాల ప్రతినిధులు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో..ఇజ్రాయెల్ భద్రతా హక్కును అమెరికా గౌరవిస్తుంది. గాజాలో మానవతా సాయం అందించడంలో ఇరుదేశాలు కలిసి పని చేస్తాయని పేర్కొన్నారు. గాజా యుద్ధం తగ్గుముఖం పట్టినా, రాజకీయ స్థాయిలో ఒప్పందాలు సాఫీగా సాగకపోవడం అంతర్జాతీయ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ పరిస్థితుల్లో నెతన్యాహు చేసిన వ్యాఖ్యలు గాజా భవిష్యత్తుపై కొత్త చర్చలకు దారితీశాయి.

## ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

రామచందర్ రావు కోరారు. కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు స్పందించారు. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మరల జరగకుండా ప్రభుత్వం సమగ్ర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని రామచందర్ రావు వెల్లడించారు.కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్ ఘటనలో ఎక్కువ సంఖ్యలో మృతులు ఉండటం విషాదకరమన్నారు. మృతులకు తీవ్ర సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రూ.79,000 కోట్ల ఆయుధాల సేకరణకు కేంద్రం ఓకే

న్యూఢిల్లీ: అత్యాధునిక ఆయుధాలు, సైనిక ఉపకరణాలతో త్రివిధ దళాలను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా రక్షణ శాఖ మరో భారీ ప్రతిపాదనకు పచ్చజెండా ఊపింది. మొత్తంగా రూ.79,000 కోట్ల విలువైన ఆయుధాలు, మిలటరీ హార్డ్‌వేర్ కొనుగోలుకు సంబంధించిన సమీకరణ ప్రతిపాదనకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలోని రక్షణ కొనుగోళ్ల మండలి తమ సమావేశంలో ఆమోదముద్ర వేసింది. నాగ్ క్షిపణులు, బహుళచర ఆయుధ నౌకలు, ఎలక్ట్రానిక్ సహిత ఇంటెలిజెన్స్, నిఘా వ్యవస్థలను సైతం కొనుగోలుచేయనున్నారు. సైనిక హెలికాప్టర్లు, యుద్ధ ట్యాంక్‌లు, ఆయుధాలు, సైనిక బలగాలను తరలించేందుకు ఉపయోగించే ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్(ఎల్‌పీడీ), 30 ఎంఎం నావల్ సర్ఫేస్ గన్స్(ఎన్‌ఎస్‌జీ), అడ్వాన్స్‌డ్ లైట్ వెయిట్ టార్పెడో(ఏఎల్‌డబ్ల్యూటీ), ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్ అండ్ సిస్టమ్‌తోపాటు 76 ఎంఎం సూపర్ ర్యాపిడ్ గన్ మౌంట్ ఆయుధం కోసం మందుగుండును కొనుగోలుచేయనున్నారు. ఆర్మీ, వాయుసేన తరహాలో ఇకపై నావికాదళం సైతం భూతల, గగనతలాల్లో ఆపరేషన్లు చేసేలా ఎల్‌పీడీలను సమీకరించి నేవీకి అందజేయనున్నారు. కనీసం నాలుగు ఎల్‌పీడీలను సమీకరించనున్నారు. ఏఎల్‌డబ్ల్యూటీను రక్షణపరిశోధనాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ)లోని నేవల్ సైన్స్, టెక్నాలజికల్ ల్యాబరేటరీ దేశీయంగా తయారుచేసింది. ఎన్‌ఎస్‌జీతో సముద్రజలాల్లో చిన్నపాటి అత్యయక సేవల్లో పాల్గొనవచ్చు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారీ స్థాయిలో ఆయుధాల సమీకరణ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేయడం ఇది రెండోసారి కావడం విశేషం.

## ట్రావెల్స్ ఓనర్లూ.. ఇకపై హత్య కేసులు పెడతాం

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని, ఆ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.రాష్ట్రంలో బస్సు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ మాఫియా రాజ్యం..

మారిందని, సీఎం రూ.వేల కోట్లు పోగేసుకుంటుంటే తాము వందల కోట్లయినా సంపాదించొద్దా.. అంటూ మంత్రులు పోటీ పడుతున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో గురువారం హైదరాబాద్ యూత్ కరేజ్ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త సల్మాన్‌ఖాన్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ దేశంలో కేసీఆర్‌లాంటి సెక్యులర్ నేత ఎవరూ లేరని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తోందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర సచివాలయం వరకు ఇదేతీరు కొనసాగుతోందన్నారు. మంత్రుల మధ్య అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ వంటివి.. కాంగ్రెస్ ఇంటి పంచాయితీలుగా మారాయన్నారు. ఇంత బహిరంగంగా దేశచరిత్రలో ఎన్నడూ జరగలేదన్నారు. పొంగులేటి తమ టెండర్లలో తలదూర్చారని ఓ మంత్రి కుమార్తె ఆరోపించారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రోద్బలంతో ఆయన అనుచరుడు రోహిన్‌రెడ్డి ఓ పారిశ్రామికవేత్త నెత్తిన గన్నుపెట్టి బెదిరించారంటూ ఆమె చేసిన ఆరోపణలపై రేవంత్‌రెడ్డికి సిగ్గుంటే స్పందించాలన్నారు. మంత్రి కూతురు ఆరోపణలుచ్చేస్త ఆ మంత్రిని తొలగించలేని బలహీనమైన ఇలాంటి సీఎంను ఇప్పటివరకు చూడలేదన్నారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

కర్నూలు బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ఈ ఘటన విచారకరమని పేర్కొన్నారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. మృతులకు సంతాపం ప్రకటించారు.ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్రమంలోనే ప్రధాని కార్యాలయం.. మృతుల కుటుంబాలకు రెండు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అలాగే, క్షతగాత్రులకు 50వేల తక్షణ సాయం ఇవ్వనున్నట్టు తెలిపింది.

# కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం ఆరా

ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి. ఈ ఘటన నుంచి 21 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. వీరితో తెలంగాణకు సంబంధించిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నుంచి పలువురు ప్రయాణికులు బెంగళూరుకు వెళ్లారు. సూరారంలో ఇద్దరు, జేఎన్‌టీయూ వద్ద ముగ్గురు ప్రయాణికులు బస్సు ఎక్కారు. సూరారం వద్ద ఎక్కిన గుణసాయి కిటికీలోంచి దూకి సురక్షితంగా బయటపడగా.. మరో వ్యక్తి ప్రశాంత్ ఫోన్ సిచ్ఛాఫ్ వస్తోంది. జేఎన్‌టీయూ వద్ద ఎక్కిన ముగ్గురిలో ఒకరు సురక్షితంగా బయటపడగా.. మరో ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. అంతేకాకుండా.. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి బయలుదేరిన వారు ఇద్దరు ఉన్నారు. బెంగళూరుకు చెందిన తల్లీ కుమారులు పిలోమి నాన్ బేబీ(64), కిషోర్ కుమార్(41) ఇటీవల దీపావళి పండగకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని కృషి డిఫెన్స్ కాలనీలోని బంధువు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాము ఇంటికి వచ్చారు.గురువారం సాయంత్రం పటాన్‌చెరు అంబేద్కర్ కూడలి వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి బెంగళూరు బయలుదేరారు. అయితే ఈ లోపే చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదానికి గురవడంతో వీరు క్షేమంగా ఉన్నారా లేదా? అనేది తెలియడం లేదు. వారి ఆచూకీ కనుక్కునేందుకు రాము దంపతులు కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్?రెడ్డిలతో కాన్ఫరెన్స్? నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే హెల్ప్? లైన్? ఏర్పాటు చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు జెన్?కో సీఎండీ హరీష్?ను వెంటనే ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు.గద్వాల కలెక్టర్, ఎస్పీ అక్కడే అందుబాటులో ఉండాలని, బాధిత కుటుంబాలకు అండదండగా ఉండాలని సూచించారు. మృతుల గుర్తింపుతో పాటు క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయం అందించే చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రమాద ఘటనపై తెలంగాణ ప్రభుత్వం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది

ఎం.శ్రీరామచంద్ర- అసిస్టెంట్ సెక్రటరీ-991291954

ఈ.చిట్టిబాబు-సెక్షన్ ఆఫీసర్-9440854433

గద్వాల్ కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం నంబర్-9502271122

కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్ నంబర్ 9100901599-9100901598

కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూం నంబర్ 9100901604

గద్వాల్ పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ నం. 8712661828

బాధిత కుటుంబాలు.. ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సెక్షన్ 21(3) తొలగింపునకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం తీసుకురానుంది.కాగా, స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్లే అంశంపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోలు 9, 41, 42ల అమలును రాష్ట్ర హైకోర్టు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం విదితమే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం న్యాయ నిపుణుల సలహా కోరింది. ఈ నేపథ్యంలో కేబినెట్ సమావేశంలో న్యాయ నిపుణులు ఇచ్చిన సలహాపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనుంది.

# 'ప్రజల వద్దకు వెళ్లి ఆ విషయం చెప్పండి చాలు'

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై కేసీఆర్ వారితో చర్చించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలపై చర్చించారు. మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజల వద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలతో కేసీఆర్ పునరుద్ఘాటించారు.నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్‌లో శాంతి భద్రతలను కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలుపు కోసం కృషి చేయాలని నేతలకు కేసీఆర్ సూచించారు.మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివృద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధికార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత సూచించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న తరుణంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీ షీటర్‌కు టికెట్ ఇచ్చిందని తీవ్రంగా ఆరోపించిన ఆయన, విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు అతడిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నిక హైదరాబాద్ నగర ప్రజల తెలివితేటలకు, విజ్ఞతకు ఒక కఠిన పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. "కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం గుల్లగా మారింది. శాంతిభద్రతలకు మారుపేరైన హైదరాబాద్‌లో ప్రశాంత వాతావరణం కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. మా పదేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ కాంగ్రెస్ వచ్చాక కనుమరుగయ్యాయి" అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలన గురించి ప్రజలకు మరింతగా వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ ఉప ఎన్నిక ఫలితం రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతుందని కేసీఆర్ జోస్యం చెప్పారు. "జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే, ఆ గెలుపు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగుతుంది. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారనే సంకేతాలు వెళతాయి. ఈ ఉప ఎన్నికలో మన విజయం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీషీటర్‌ను పోటీలో నిలబెట్టి ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టింది. కాంగ్రెస్ ప్రచారంలో రౌడీషీటర్లు పాల్గొంటూ కత్తులు, కటార్లతో ఇప్పుడే వీరంగం వేస్తున్నారు. రౌడీలను గెలిపిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఇజ్జత్ (గౌరవం) ఉంటుందా? రౌడీషీటర్‌గా పేరున్న కాంగ్రెస్ అభ్యర్థి పొరపాటున గెలిస్తే నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉంటుంది. రౌడీషీటర్ కుటుంబం నుంచి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించి నియోజకవర్గ గౌరవంతోపాటు హైదరాబాద్‌లో శాంతిభద్రతలను ఓటర్లు కాపాడుకుంటారనే నమ్మకం ఉంది'అని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రజలతో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలనపై అవగాహన కల్పించి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీ సాధించేలా కష్ట పడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఎర్రవల్లి నివాసంలో గురువారం కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. సుమారు మూడు గంటలపాటు సాగిన సుదీర్ఘ సమావేశంలో పార్టీ అభ్యర్థి గెలుపు, భారీ మెజారిటీ సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు.

ప్రభుత్వ పెద్దలను గల్లా పట్టి నిలదీయాలి

ఓట్ల కోసం వచ్చే ప్రభుత్వ పెద్దలను గల్లాపట్టి నిలదీయాలని ప్రజలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. 'రాష్ట్రంలో దిగజారిన ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి నిలిచిపోవడం గురించి ఇంటింటికీ తిరిగి వివరించండి. హైడ్రా పేరిట బుల్డోజర్లను పేదల గుడిసెల మీదికి పంపి నిలువ నీడ లేకుండా చేస్తున్న ప్రభుత్వ పెద్దలను ఓటు కోసం వస్తే గల్లా పట్టి నిలదీయాలి. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో మానవీయ కోణంలో అమలు చేసిన కేసీఆర్ కిట్ నుంచి కళ్యాణలక్ష్మి వరకు పథకాలు నిలిచిపోవడానికి కారకులైన కాంగ్రెస్ నేతలను ప్రజలు ప్రశ్నించాలి. కరోనాతో పాటు పెద్దనోట్ల రద్దుతో సంభవించిన ఆర్థిక సంక్షోభాన్ని కూడా తట్టుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం, కానీ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిలో ఆర్థిక సంక్షోభంలోకి నెడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసహ్యం, ఏహ్య భావం నిండివుంది. ప్రజల చేతిలో పైసలు ఆడక పరేషాన్‌లో ఉన్నారు. రెండేళ్లు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఖతం చేసింది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీయే అని తెలంగాణ సమాజం స్పష్టతతో ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపును ప్రజలు ఎప్పుడో ఖాయం చేశారు. భారీ మెజారిటీ సాధించేలా ప్రజలతో కలిసి పనిచేయడం మీ బాధ్యత'అని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు. రాష్ట్రానికైనా, కుటుంబానికైనా పతారా (పరపతి) ఉంటేనే అతార (డిమాండ్) పెరుగుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ గురించి ప్రజలు ఆలోచించడం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఒక చార్టును తయారు చేసుకుని ప్రజల్లోకి వెళ్లి, తాము అందుబాటులో ఉంటామని భరోసా ఇవ్వాలని ఆదేశించారు.

# విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి

అని హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు.ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

కోల్పోవడం మనసును కలచివేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు. తమ వారిని కోల్పోయిన కుటుంబాలు బాధలో బయటపడాలని ప్రార్థించారు.విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు.జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు.మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది95 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు.అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9 వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8 వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు.వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఉడగొడుతారు

# రాష్ట్రంలో మజ్లిస్ పార్టీ దౌర్జన్యాలు పెరిగిపోయాయి

హైదరాబాద్: రాష్ట్రంలో మజ్లిస్ పార్టీ దౌర్జన్యాలు, రౌడీయిజం, గూండాయిజం పెరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మజ్లిస్ పార్టీని బీఆర్ఎస్ బాటలోనే పెంచి పోషిస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాత్రి వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్, వెంగళరావునగర్ కాలనీలలో పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మజ్లిస్ పార్టీకి చెందిన వ్యక్తి గోరక్షకుడిపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి హత్యాయత్నం చేయడం దారుణమని అన్నారు.ఈ ఘటన రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యానికి అద్దం పడుతోందని అన్నారు. మజ్లిస్ పార్టీ తరఫున గతంలో పనిచేసిన, పోటీ చేసిన వ్యక్తికే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం.. ఆ పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుతనానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని, ఆ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. పని చేసే సమర్థుడైన బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.గౌతమ్ రావు, ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అనంద్ గౌడ్, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, బండారు విజయలక్ష్మి, భరత్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు గురువారం రహమత్‌నగర్ డివిజన్ కార్మికనగర్ పోచమ్మ దేవాలయం వద్ద నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.యూసుఫ్‌గూడ డివిజన్‌లోని వెంకటగిరి పోచమ్మ దేవాలయం నుంచి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వెంకటగిరి పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు.బోరబండ డివిజన్ రాజ్‌నగర్, వినాయకరావు నగర్ బస్తీలలో, ఎర్రగడ్డ డివిజన్‌లోని బంజారానగర్, న్యూ సుల్తాన్‌నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్ తదితర ప్రాంతాల్లో, శ్రీనగర్ కాలనీలో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని లంకాల దీపక్ రెడ్డి అన్నారు.

# ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీ పెడతా

ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తాను చేపట్టనున్న 'జాగృతి జనం బాట' యాత్రకు ముందు ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.నిన్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర నాలుగు నెలల పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కొనసాగుతుందని వివరించారు. ప్రతి జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు విద్యావంతులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, మహిళలు, యువతతో సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటానని పేర్కొన్నారు. యాత్ర విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు.మరోవైపు, రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాలపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా నియామకాలు చేపట్టడం వల్ల తెలంగాణ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌కు గురువారం లేఖ రాసినట్లు వెల్లడించారు.అదేవిధంగా, విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్ (వీవోఏ)ల హక్కుల కోసం తాను పోరాడతానని కవిత భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద వీవోఏల సంఘం నిర్వహించిన మహాధర్నాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వీవోఏల వేతనాన్ని రూ.26 వేలకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వారి హక్కుల సాధన కోసం లాఠీ దెబ్బలు తినడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు.కర్నూల్ బస్సు ప్రమాదం ఘటనపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత సోషల్ మీడియాలో స్పందించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తోన్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా వద్ద ప్రమాదానికి గురైన ఘటనలో 20 మందికిపైగా ప్రయాణికులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.బస్సు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదిలా ఉంటే కర్నూల్ బస్సు ప్రమాద ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ప్రమాదంలో 20 మంది మరణించారు.12 మంది ప్రాణాలతో బయటపడ్డారు. బస్సు బైక్‌ను ఢీ కొట్టడంతో మంటలు చెలరేగి ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. ప్రయాణికుల్లో హైదరాబాద్ వాసులు సైతం ఉన్నట్టు సమాచారం అందుతోంది.

# ఉద్యోగాలు ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలి

- ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి
- మెనూ ప్రకారం భోజనం పెట్టాలి
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
- నేరెళ్ల లోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 తంగళ్లపల్లి**

విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు పరిశీలించారు. నాణ్యత సరిగా లేకపోవడంతో వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సరకుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థుల వసతి గదులు పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ మీ అధ్యాపకుల భోధన ఎలా ఉంది? పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారు? ఇంటర్మీడియట్



పూర్తయ్యాక ఎవరెవరు ఏయే విభాగాల్లో విద్యను అభ్యసించడానికి ఆసక్తిగా ఉన్నారు? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అనే వివరాలను క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్, తదితర రంగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు. మెనూ లో అందించే పోషకాహారం ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభతరం అవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తనిఖీలో తహశీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ రాధ, తదితరులు ఉన్నారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన దైవ సేవకులు

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**




సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పెద్దరాజుపేట గ్రామానికి చెందిన దైవ సేవకులు మోహన్ రెడ్డి గుండెపోటుతో మరణించడం జరిగినది. ఈ విషయం తెలిసిన వెంటనే చేర్యాల ఐఎంఐ ఫీల్డ్ దైవ సేవకులు మరియు సంఘ పెద్దలు కలిసి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దైవ సేవకులు మాట్లాడుతూ మోహన్ రెడ్డి ప్రేమ దయ జాలి కలవాడు. గత 10 సంవత్సరముల నుండి దైవ సేవకునిగా పనిచేసినాడు. కొన్నే గ్రామంలో దైవ సేవకునిగా పనిచేసినాడు. కొన్నే గ్రామానికి మరియు చేర్యాల ఐఎంఐ ఫీల్డ్ కు కూడా తీరని లోటు అని అన్నారు. ఇతనికి ఒక కుమారుడు, ఒక కుమార్తె, ఉన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఐఎంఐ ఫీల్డ్ దైవ సేవకులు, వివిధ గ్రామాల పాస్టర్లు, సంఘ పెద్దలు, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో తేనెటీగల దాడి 15 మంది పత్తి కూలీలకు తీవ్ర గాయాలు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 సిరిసిల్ల ప్రతినిధి**



కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దాదాపు 15 మంది పత్తి కూలీలపై తేనెటీగలు ఒకేసారి దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన కనగర్తి సుద్దాల మధ్య జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన 15 మంది కూలీలు ఉదయం పత్తి చేనులో పని చేస్తుండగా, సమీపంలోని తేనెపట్టు నుంచి ఒక్కసారిగా తేనెటీగల గుంపు వారిపై దాడి చేసింది. తేనెటీగల దాడి తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు భయంతో పరుగులు తీశారు. దాడిలో పలువురు కూలీలు స్పృహ కోల్పోయారు. మరికొందరు తేనెటీగల కుట్టడంతో నొప్పితో రోదిస్తూ కనిపించారు. కూలీల ఆర్తనాదాలు విన్న స్థానికులు, చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి సహాయంతో గాయపడిన కూలీలను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఒకేసారి ఇంతమంది కూలీలపై తేనెటీగలు దాడి చేయడం స్థానికంగా ఆందోళన కలిగించింది. సకాలంలో స్థానికులు స్పందించడం వల్ల పెను ప్రమాదం తప్పింది. కూలీలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# లక్షలాది మందితో నవంబర్ 1న ఛలో హైదరాబాద్

- దళితుల ఆత్మగౌరవ ర్యాలీ
- గజ్జల రాజశేఖర్ మాదిగ

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 ప్రతినిధి**

చీఫ్ జస్టిస్ పై దాడిని నిరసిస్తూ, న్యాయాన్ని కోరుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహినిస్తున్నట్లు, ఈ ర్యాలీకి ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల రాజేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ముషీరాబాద్ నియోజక వర్గ ఇంచార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన భరత్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గజ్జల రాజశేఖర్ మాదిగ చిలుక ఎల్లయ్య మాదిగలు హాజరై మాట్లాడారు. భారతదేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరగడమంటే భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని, ఎన్నో కేసులను సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు, న్యాయవ్యవస్థకు ఈ దాడి కనిపించలేదా ప్రశ్నించారు. గవాయ్ పై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. సంఘటన జరిగి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని




ప్రశ్నించారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని వాపోయారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలనీ, నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలనీ డిమాండ్ చేశారు. ఘటన పై సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జితో విచారణ జరిపించాలని, దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు గజ్జల వినయ్ మాదిగ, గడ్డం శ్రీకాంత్ మాదిగ, రోషన్ వినయ్ రావు మాదిగ, అమ్మ గూడెం దశరథ్ మాదిగ, బట్ల మధు మాదిగ, గడ్డం రమేష్ మాదిగ, ముచ్చనపల్లి రాములు మాదిగ, మహంకాళి వెంకటయ్య మాదిగ, కలవల కుమారస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా దీపావళి లక్ష్మీ పూజలు

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 24 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో దీపావళి ముహూర్తం లో భాగంగా వేద పండితుచే లక్ష్మి పూజలు నిర్వహించడం జరిగింది. దీపావళి సందర్భంగా అనవాయితీ లో భాగంగా దీపావళి లక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించి ధాన్యం కొనుగోలు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, ఏఎంసివైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు (శివ), ఏఎంసి డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్ ,నామాల శ్రీనివాస్, నాగబండి రవీందర్, తోటకూరి రమేష్ యాదవ్, ఎండీ భాష్మియా బంధ కుమార్, పర్ష సిద్దేశ్,వ్యాపారులు పజ్జూరి జయహరి, కనుగంటి ముత్తయ్య,మాశెట్టి వెంకన్న, మాశెట్టి అశోక్,బచ్చు రమేష్, గాదె శ్రీనివాస్, యంసని శ్రీనివాస్,ద్వారక బజాజ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,నాయకులు కరుణాకర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు చందు నాయక్, బిర్రయ్య,దాడువాయి మధు,హమాలీ సంఘం నాయకులు రాజు, వీరస్వామి, సిద్దయ్య,రైతులు ,ప్రజలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదం.. ప్రయాణికుల పూర్తి జాబితా ఇదే!

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాలి బూడిదైన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో తాజా సమాచారం ప్రకారం 11 మంది మృతదేహాలను ఇప్పటి వరకు వెలికితీశారు. మరికొందరి ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉంది. అయితే, ప్రమాదానికి గురైన బస్సులో ప్రయాణిస్తున్న వారి జాబితా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ బస్సులో అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి(27), కీర్తి(30), పంకజ్(28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు (48), బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహా (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41) రమేష్(30) అతడి ముగ్గురు కుటుంబ సభ్యులు, అనూష(22), మహ్మద్ ఖైజర్ (51), దీపక్ కుమార్ (24), అన్డోజ్ నవీన్‌కుమార్ (26), ప్రశాంత్ (32), ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్ (25), వేణు గుండ (33), చరిత్ (21), చందన మంగ (23), సంధ్యారాణి మంగ (43), గ్లోరియా ఎల్లెస శ్యామ్ (28), జయసూర్య(24), హారిక (30), శ్రీహర్ష (24), శివ (24), శ్రీనివాస రెడ్డి (40), సుబ్రహ్మణ్యం (26), కె.అశోక్ (27), ఎం.జి.రామారెడ్డి (50),




ఉమాపతి (32), అమృత్ కుమార్ (18), వేణుగోపాల్‌రెడ్డి (24) ఉన్నారు. క్షాగా, బస్సు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌ను బ్రేక్ చేసి మృత్యుంజయులుగా బయటపడిన వారిలో జయసూర్య, రామిరెడ్డి, అకీరా, వేణుగోపాల్ రెడ్డి, హారిక, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్ కుమార్, అఖిల్, జస్మిత, రమేశ్, సుబ్రమణ్యం ఉన్నారు. అయితే, ఫోరెన్సిక్ నిపుణులు డెడ్‌బాడీల శాంపిల్స్ సేకరించి DNA టెస్టులు చేశాకే.. మృతుల వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించే అవకాశం ఉంది.

# క్రీడలతో విద్యార్థుల జీవనశైలి అభివృద్ధి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 హైదరాబాద్**



క్రీడలు విద్యార్థుల జీవనశైలిని అభివృద్ధి చేస్తాయని డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్, అంతర్జాతీయ స్కేటర్ గర్వ్ అగర్వాల్ తెలిపారు. హైదరాబాద్ డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు సీజన్ 4 ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోని 69 పాఠశాల విద్యార్థులతోపాటు ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు మొత్తం 1248 పాల్గొన్న ఈ క్రీడా పోటీలను గర్వ్ అగర్వాల్ ప్రారంభించి మాట్లాడారు. విద్యా ప్రాధాన్యత మూలస్తంభంగా ఉన్న నేటి మారుతున్న ప్రపంచంలో క్రీడలు ఒక విద్యార్థికి తిరుగులేని ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు, ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల ఆత్మగౌరవం, సామాజిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని కొనియాడారు. అంతర్జాతీయంగా రాష్ట్ర విద్యార్థులు ప్రాతినిధ్యం వహించడానికి స్కేటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, కరాటే వంటి క్రీడలలో ఆటగాళ్లను నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం చేయడానికి ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగంగానే ఇతర ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులను కూడా ఈ పోటీలలో పాల్గొనడానికి ఆహ్వానించామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్ఎస్ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, స్పోర్ట్స్ కో- ఆర్డినేటర్ డా.ఎంవి. భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు చేయాలి

- వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి
- రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలిలి
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
- మల్లాపూర్ లో కొనుగోలు కేంద్రం తనిఖీ





**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 తంగళ్లపల్లి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్, ఏపీఎంలు సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు బొంగరం మోహన్ రెడ్డి మృతి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



చేర్యాల మండలం లోని పెద్దరాజుపేట గ్రామకాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగరం మోహన్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి అన్నారు. వారి పార్థిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఆయన వెంట ఏఎంసీ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారి. మరియు మున్సిపల్ కౌన్సిలర్ ముత్యాల యాదగిరి ,గ్రామ నాయకులు తిట్టి బావి డేవిడ్, నాగ శేఖర్, నీలం సన్నీ, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుని కోల్పోయిందని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేర్యాల విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 24 సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు 3000 రూపాయల విలువ గల బిస్కెట్ లను లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్ధిపేట( ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ – 320D) వారు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రణీత లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్ధిపేట అధ్యక్షులు వినోద్ కుమార్ మోదాని కి, కార్యదర్శి వీరబత్తిని సత్యనారాయణ కి, కోశాధికారి చికోటి చంద్రశేఖర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిస్కెట్స్ దాత అయిన దాసరి పల్లా జోజి కి అధ్యాపకులు పోలోజూ ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 హైదరాబాద్**



హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ ఆనంద కన్వెన్షన్ హాల్లో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు

## వివాహ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ బోయిన గారి నారాయణ

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 సిరిసిల్ల ప్రతినిధి**



మిత్రుడు చెక్కిళ్ల శ్రీనివాస్ గౌడ్ (స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జెడ్పిహెచ్ఎస్ వెంకంపేట) కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరైన TRTF రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ

## గంభీరావుపేట మండలంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యం నష్టం

**–ఆందోళన, పడుతున్న రైతులు**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలో శుక్రవారం కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడిసి ముద్దై, కొట్టుకుపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, ధాన్యాన్ని తూకం వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన నిలిచిపోయిన మట్టి రోడ్డు నిర్మాణం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



గంభీరావుపేట మండల కేంద్రంలోని మానేరు వాగుపై మట్టి రోడ్డు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆపడంతో దీనికి నిరసనగా గంభీరావుపేట స్థానిక గ్రామ ప్రజలు వచ్చి ధర్నా చేయడం జరిగింది కాంట్రాక్టర్ రావాలి పనులు మొదలుపెట్టాలి అని నినాదాలు చేయడం జరిగింది గ్రామ పురోహితులు రాజు పంతులుగారు మరియు లింగంపల్లి పరశు రాములు గౌడ్ చిట్టెంపల్లి రాజు కుడికాడి కుమార్ శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ మండలం పోచెట్టిపల్లి అర్బన్ మండలం గుర్రవానిపల్లె గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన విప్
- ప్రభుత్వ విప్ మాట్లాడుతూ
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు పక్క ఇల్లు ఉండాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు
- రాష్ట్రంలో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశాం
- వేములవాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి
- ఇళ్లు లేని వారికి గూడు కల్పించడం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తుంది
- దేశ వ్యాప్తంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వడం లేదు
- కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నాం
- పేదల స్వంత ఇంటి కల నేడు ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుంది
- గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసింది



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 సిరిసిల్ల ప్రతినిధి**

పట్టణంలో గ్రామాల్లో పండగ వాతావరణం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి ఇప్పటికే కొందరికి బేస్మెంట్ లెవెల్ పూర్తయి, కొందరికి స్లాబ్ దశలో ఉండి తమ తమ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయడం జరుగుతుంది నిస్సహాయులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందిలబ్ధిదారులు మాటలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది గతంలో పూరి గుడిసెల్లో రేకుల షెడ్లల్లో నివసించే వారమని ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు మంజూరు అయ్యిందని సంతోషంగా చెప్తున్నారు పేదలకు నాడు ఇందిరమ్మ ఇల్లే నేడు కూడా మళ్లీ ఇందిరమ్మ ఇల్లే ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఆలోచించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారు ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

తెలంగాణ దేశానికి ఒక రోల్ మోడెల్ గా నిలుస్తుంది

## కోర్టు తీర్పు తర్వాతే ఎన్నికలపై నిర్ణయం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 హైదరాబాద్**




స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం గురువారం సుదీర్ఘంగా చర్చించింది, బీసీ రిజర్వేషన్ పై ఇప్పటికే హైకోర్టు మధ్యంతర తీర్పు సుప్రీంకోర్టు తీర్పుల నేప థ్యంలో న్యాయ నిపుణుల సలహాలు సూచనల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్ళవలసి ఉంటుందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంత్రివర్గ సమావేశం అనంతరం... రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ,వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు,ఎంపీ బలరాం నాయక్,లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలకు 42% రిజర్వేషన్ల అంశం వచ్చే నెల 3న హైకోర్టులో విచారణకు రానుంది, కాబట్టి.. ఆ రోజున మొలుముడే ఆదేశాలకు అనగుణయిగా మయిదకు వెళ్లాలని సర్కారుర్ నిర్ణయించిందన్నారు.వచ్చే నెల 7న రాష్ట్ర మంత్రివర్గం మరోసారి సమావేశమై స్థానిక సయిస్థల ఎన్నికలుపై నిర్ణయం తీసుకో వాలుని తీర్మానియిచియిది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మయిత్రివర్గ సమావేశం జరిగియిది. ఆస్ట్రేలియా పర్యటనులో ఉన్నయిదున.. ఈ సమామే శానికి ఐటీ, పరిశ్ర

## కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, నీరు, టెంట్ వసతి కల్పించాలి
- గన్ని సంచులు టార్పాలిన్ సమస్యలు రాకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలి
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24 సిరిసిల్ల ప్రతినిధి**

ఈ ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం, పత్తి, మక్కలు ఇతర పంటల కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పంటల ఉత్పత్తుల సేకరణ, చేయాలిసిన ఏర్పాట్లు తదితర అంశాలపై పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, ఐకెపి, మెప్మా, డీసీఎంఎస్ తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఏఏ పంటల ఉత్పత్తి ఎంత వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 171 కొనుగోలు కేంద్రాలు ఐకెపి, పిఎసిఎస్, మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయని, మిగతావి వారం రోజుల్లోగా ప్రారంభిస్తారని ఆయా శాఖల అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వ్యవసాయ అధికారులు అంచనా వేశారని



తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, నీటి వసతి విద్యుత్ వసతి పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గన్ని సంచుల కొరతలేదని ఇంకా కావాల్సినవి తెప్పించాలని ఆదేశించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిసిఐ ఆధ్వర్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభమయ్యాయని ఆయా మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి.

- మానసిక వ్యధతో రిటైర్డ్ ఉద్యోగులు.
- 18 నెలలుగా ఇదే బాధ ముఖ్యమంత్రి స్పందించాలి.



నల్లకుంట లోని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం.. మాట్లాడిన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు...: రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగి ఇన్నేళ్ల తర్వాత రిటైర్డ్ అయినా కూడా బెనిఫిట్స్ రాకపోవడంతో మానసిక వ్యధతో రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 18 నెలలుగా ఇదే విషయంపై బాధపడుతున్నామని ముఖ్యమంత్రి స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నల్లకుంట లోని పెన్షనర్స్ అసోసియేషన్ స్టేట్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నర్సింగరావు హాజరై మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాకపోవడంతో ఆవేదనకు గురై 24 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయారని తెలిపారు. మరోపక్క రిటైర్మెంట్ ఉద్యోగులు వయసు మీద పడి అనారోగ్యాలతో ఆసుపత్రిలో చేరుతున్నారని కుటుంబ పోషణతో పాటు పిల్లల పై చదువులు పెళ్లిల లాంటి అనేక సమస్యలతో రిటైర్డ్ ఉద్యోగులు మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని బెనిఫిట్స్ చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో 27న నిరసన కార్యక్రమాలు చేపట్టి కలెక్టర్కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వెలిశోజు రమా మనోహర్, బి నర్సయ్య,రహమాన్ షా, సూర్యనారాయణ,బి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపు ఓటములు సహజం, శారీరక మానసిక దృఢత్వానికి ఆటలు ఆడటమే మేలు..

- ఆటల్లో కూడ ఉన్నత స్థాయికి వెళ్లోచు...
- గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ మనీలా

మేకార్తి దినపత్రిక



ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని మీని స్టేడియంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీనిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మేరా భారత్, వాజపేయి యూత్ అసోసియేషన్ సభ్యులు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది. దీంట్లో భాగంగా ఈ రోజు కబడ్డీ బాలికల మ్యాచ్ మైనారిటీ స్కూల్ ఫైనల్ మ్యాచ్ గెలిచింది. వాలీబాల్ మోడల్ స్కూల్ టీం గెలిచింది. రన్నింగ్ 100 మీ రిస్వంత్ మొదటి స్థానం సిద్ధార్థ్ రెండవ స్థానం హుస్సేన్ మూడవ స్థానంలో గెలిపోందారు. బ్యాడ్మింటన్ సింగిల్స్ విన్నర్ గంగిశెట్టి అఖిల్, రన్నర్ మనీచందర్, జూనియర్ విన్నర్ రిస్వంత్, రన్నర్ మహేందర్, గెలుపోందారు. గెలుపొందిన వారికి క్రీడా సామగ్రి, బహుమతులు, సర్టిఫికెట్ ఎంఈఓ మనీలా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, కుమారస్వామి, బోనగిరి రాజేష్, మొలుగురి గణేష్, పిఈటీలు శ్రీనివాస్, ఎంపైర్ జాల శ్రీనివాస్, ఠాకూర్ దీలిప్, జాల రాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల అర్జున్ ధనలక్ష్మి దంపతుల కుమార్తె వివాహానికి హాజరైన సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం

మేకార్తి దినపత్రిక



దమ్మపేట మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరై జిల్లా కమిటీ సభ్యులు పెట్టిన అర్జున్ రావు ధనలక్ష్మి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా పెండ్లి కుమార్తె పిట్టల స్రవంతిని ఆశీర్వదించి దీవించారు ఇంకా ఈ వివాహ కార్యక్రమానికి సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటేరియట్ మెంబర్లు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ అన్నవరపు సత్యనారాయణ కారం పుల్లయ్య రేపాక శ్రీనివాసరావు కె బ్రహ్మచారి కొక్కెరపాటి పుల్లయ్య ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడి పాండురంగారావు జాజిరి శ్రీనివాసరావు సిఐటి రాష్ట్ర కమిటీ సభ్యులు బి మధు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి ఎస్కే బీ. బి చిరంజీవి నాయుడు దమ్మపేట మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు సీనియర్ దొడ్డ లక్ష్మీనారాయణ అశ్వరావుపేట మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ ప్రసాద్. అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం జిల్లా కమిటీ సభ్యులు రమేష్. అసరా పేట మండల నాయకులు మడిపల్లి వెంకటేశ్వరరావు నరసింహారావు మురారి రఘు కే శ్రీనివాసరావు అప్పారావు రామ్మోహన్ రావు కేశవరావు శ్రీనివాసరావు. సిఐటి నాయకురాలు కే సత్య సిఐటి వివిధ రంగాల నాయకులు జిల్లా సిపిఎం మండల సిపిఎం నాయకులు తదితరుల అందరు పాల్గొన్నారు

# ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రిడ్జ్ దట్టుతున్న విద్యార్థులు



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 24
గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్

ఇంకా ఎంతమంది చనిపోతే లింగన్నపేట గంభీరావుపేట మధ్యలో ఉన్న బ్రిడ్జ్ నిర్మిస్తారు మరియు అప్పార్ మానేరు కు ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తారు లింగన్నపేట్ గంభీరావుపేట మధ్యలో ఉన్న బ్రిడ్జ్ మరియు ఉప్పర్ మానేరు పైన సంచనల విషయాలు బయటకు ప్రత్యేక కథనంతొ మీ ముందుకు

# గ్రామాలలో జోరుగా బెల్ట్ దందా..ఏరులై పారుతున్న మద్యం

- మద్యం మత్తులో అగమావుతున్న ప్రజలు
- గ్రామాలను మత్తులో ముంచేస్తున్న బెల్ట్ షాపులు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు.







మేకార్తి దినపత్రిక

పట్టణాలనుండి గ్రామాల వరకు ఎగబగినకా మత్తు ఏరులై పారుతున్న మద్యం' ప్రతి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఉంటుందో లేదో కానీ, బెల్ట్ షాపులు లేని గ్రామాలు ఉండకపోవచ్చు. పల్లె పల్లె నా పల్లెలు వెలిసే నా తెలంగాణాలోన అనే నానుడి నుండి పల్లె పల్లెనా బెల్ట్ షాప్ లు వెలిసే నా తెలంగాణ లోన అనే విధంగా గ్రామాలు తయారైనాయి.ఈ మద్యం సేవించి అలవాటుగా మారిన కుటుంబం లో పచ్చని సంసారం లో చిచ్చు పెడుతుంది.మద్యం సీసాలను నేరుగా ఇంటికి వచ్చేలా ప్రతి మనిషిని తాగుబోతుని చేసేలా బెల్ట్ షాపులు గ్రామస్థాయిలోకి తీసుకురావడం విచారకరం. వివరాల్లోకెళ్తే ఆందోల్ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలంలో అల్లాదుర్గం, పుల్కల్, చౌటాకూర్. మునిపల్లి, అందోల్, జోగిపేట్, వట్టిపల్లి, రాయికోడ్, రేగోడు, అన్ని మండల లోని గ్రామలలో ఎటు చూసిన బెల్టు షాపులు లేని ఊరు లేదని గడి పెద్దాపూర్, చిల్వర్, చేవెళ్ల, ముప్పారం, బహిరన్ దిబ్బ, ముస్లాపూర్, ఐబి చౌరస్త తో పాటు అల్లాదుర్గం ఏ గల్లిలో వెలసిన బెల్టు షాపులే దర్శనమిస్తాయి. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగర్ ప్రాజెక్ట్ పర్యటక కేంద్రంగా మారుతున్న సమయంలో ప్రాజెక్టు వద్ద ప్రతి షాప్లలో కూడా మద్యం అమ్ముతూ మద్యం ప్రియులకు జేబులు గుల్ల చేస్తున్నారు, కూల్ డ్రింక్ షాపులు, కిరాణా షాపులు, చిల్లర కిరణ దుకాణాలు, ఎక్కడ చూసినా మద్యం అమ్మకాలే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి మద్యం సేవించడంతో కుటుంబాలు వీధి పాలు అవుతున్నాయి. అనుమతి పొందిన వైన్ షాప్ ద్వారా వందల సంఖ్యలులో మద్యం బాటిళ్లు బెల్టు షాపులకు తరలిపోతున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో బెల్ట్ షాపుల నిర్వాహనకు ప్రోత్సాహం ఉందని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో, తండాల్లో కొనసాగుతూ ప్రజలు మద్యం మత్తులో చిత్తవుతున్న.. నిరోధించవలసిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదివరకు గుడుంబా నిర్మూలనకు కృషి చేసిన ప్రభుత్వం గుడుంబా మానేసిన వారికి స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే పల్లె ప్రజల్ని మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజల్ని మత్తుల్లో ముంచేత్తుతున్నాయి. కానీ ఆబ్కారి శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని విమర్శలున్నాయి. మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో వైన్ షాప్ నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఒక్క వైన్ షాప్ పరిధిలో ఎన్ని బెల్ట్ షాపులు ఉన్నాయో ఎవరి తెలవకుండా బెల్ట్ షాపులు అనుబంధంగా పనిచేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్ట్ షాపులు ఏర్పాటు చేయిస్తూ వైన్ షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపులకు ఎమ్మార్పీకి అదనంగా సరఫరా చేయడంతో గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వాహకులు 20, 50 రూపాయలు అదనంగా అమ్ముతూ మందుబాబుల జేబులు కొల్లగొడుతున్నారు. బెల్ట్ షాపుల్లో సిట్టింగులు ఏర్పాటు చేసిన పట్టించుకునే నాధుడు లేదు. అనేకమంది కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లో లోపల మద్యం వ్యాపారం చేస్తున్నారు.

## పచ్చని సంసారాల్లో చిచ్చు

మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతుంది. ఊరు రా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతుంది. నిబంధన ప్రకారం బెల్ట్ షాపులు నిర్వహించరాదు

# బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

మేకార్తి దినపత్రిక



కొత్తగూడెం :జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల మేనేజ్‌మెంట్‌పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగుల ఆరోగ్య భద్రత పర్యావరణ పరిరక్షణ కోసం ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల సక్రమ నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు. ఆసుపత్రుల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వర్గీకరించి, ప్రత్యేక కంటైనర్లలో నిల్వ చేయడం, వాటిని గుర్తించిన సర్టిఫైడ్ ఏజెన్సీల ద్వారా సమయానికి సేకరించి శాస్త్రీయంగా పారవేయడం అనివార్యమని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆసుపత్రిలో బయో వ్యర్థాల నిర్వహణ బాధ్యత వహించే నోడల్ అధికారులు ఉండాలని, వారు ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నమోదు చేసి, నియమిత సర్టిఫైడ్ ఏజెన్సీకి అందచేయాలని ఆదేశించారు. అసుపత్రుల పరిశుభ్రత, వ్యర్థాల నిల్వ ప్రదేశాలు, సేకరణ విధానం, రవాణా వాహనాల శానిటేషన్ వంటి అంశాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని అన్నారు. పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు ఆసుపత్రులను తరచూ పరిశీలించి, బయో వ్యర్థాల నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం బయో వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి. సిబ్బందికి శిక్షణలు ఇవ్వడం, రక్షణ పరికరాలను ఉపయోగించడం, వ్యర్థాలను క్రమపద్ధతిలో నిర్వహించడం తప్పనిసరి అని కలెక్టర్ ఆదేశించారు.ఆర్ఎంపీలు లేదా ఇతర వ్యక్తులు బయో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో లేదా మున్సిపాలిటీ వ్యర్థాలతో కలిపినట్లయితే, కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై పెనాల్టీ విధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

24

# ప్రజలకు సకాలంలో, సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

మేకార్తి దినపత్రిక



కొత్తగూడెం :ప్రజలకు సకాలంలో, సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎన్ కార్యక్రమానికి సంబంధించి, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ముందస్తు ఏర్పాట్లను ఆరోగ్య కేంద్రాల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలలో వైద్య సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, శానిటేషన్, టీకా కార్యక్రమాల పురోగతి, గర్భిణీ స్త్రీలు శిశువులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసూతి గది, ఔషధ నిల్వ గది, ఔషధ నిల్వల పట్టిక, ల్యాబ్, అవుట్‌పేషెంట్ విభాగం, శానిటేషన్ విభాగం, పేషెంట్ వేటింగ్ హాల్స్ సవివరంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచి, రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటనకు ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి, అని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్,

మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండలం చిన్నారులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు.మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యుడు లలిత శంకర్ కోడలు వర్ష శ్రీ నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ అల్లుడు వర్షిత్ సాయి పంచె కట్టు వేడుక నెల్లికుదురు మండలంలోని అమూల్య గార్డెన్స్ లో జరిగిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అమీనాబాద్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి చిన్నారులని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి మిల్కూరి రవీందర్ రెడ్డి ఊరుగొండ కుమార్ స్వామి గోనె కుమారస్వామి గుండెబోయిన రమేష్ మురహరి రవి జన్ను స్వామి కదూరి చిన్నరాజన్న అమ్మ చిరంజీవి మురారి రఘు ఊరుగొండ రమేష్ బండి దిలీప్ షేక్ ఇమామ్ కడుదూరి రఘు దార రంజిత్ భూక్య రవి మురహరి విజయ్ నాంపల్లి అబ్బయ్య శీలం ప్రసాద్ అయిత రామ్మోహన్ ఊరుగొండ మార్కండేయ ఊరుకొండ శంకర్ మేడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com